
# ఆవిడగారి భర్త



**కైపు ఆదిశేషారెడ్డి**

**"ఏవండోయ్! ఇవాళ జీతాలిచ్చారా?" వరండాలో చెప్పలు వదిలి, ఇంట్లో అడుగుపెట్టిన రాజారావుకి వినిపించింది.**

**"ఇచ్చారు యిదిగో" అంటూ ఓ కవరు ఆమె చేతికిచ్చాడు.**

కవరులోంచి నోట్లు లాగి, గబగబా లెక్కించింది కాంతం. లెక్క సరిపోలేదేమో మళ్ళీ మళ్ళీ లెక్కపెట్టి, "ఇదేంటి వంద రూపాయలు తక్కువుందే! పొరపాటు లెక్కపెట్టుకున్నావా ఏంటి?" అంది రాజారావు వంక చూస్తూ.

"లెక్కలో పొరపాటు లేదు. ఆఫీసులోనే కట్ అయింది. మొన్న పదో తేదీన స్టాఫ్ మెంబర్‌కి పెళ్ళయింది కదా! అందరి తరపునా పార్టీ ఇచ్చి, గిఫ్ట్ ఇచ్చారు. దానికైన ఖర్చు మనిషికో వందయింది."

"అమ్మో వంద రూపాయలే! ఈ యేడాదిలో యిది మూడోసారి ఖర్చు. పోయిన నెలలో మేనేజర్ బర్త్ డే, అంతకు ముందోసారి సూపర్నెంట్ గారింట్లో సీమంతం" మూతి మూడొంకర్లు తిప్పుతూ అంది కాంతం.

"మరి నువ్వూ పురుడు పోసుకోరాదూ! నీకు ఓ గిఫ్ట్ ఇస్తారుగా? ఒకటే నస ఇంటి కొచ్చినప్పట్నించి, పొద్దున్ననగా వెళ్ళిన మొగుడు సాయంత్రానికి యింటికి రాగానే మంచినీళ్ళో, టీ నీళ్ళో పోసే పెళ్ళాలని చూశాం గానీ, యిలా నిలబెట్టి వుతికేసే పెళ్ళాం .. నా ఖర్మకొద్దీ దొరికిందిరా బాబూ!" అని తల కొట్టుకుంటూ సోఫాలో కూలబడ్డాడు రాజా రావు.

"అవున్లే అడవిలో కట్టెలు కొట్టో, పొలంలో కష్టం చేసో వచ్చావు కదా! అగ్గి తాగుంటావ్" విసురుకొంటూ వెళ్ళింది లోపలకు.

జీతాన్ని బీరువాలో దాచింది. వంటింట్లో కెళ్ళి స్టౌ మీద టీ డికాషన్ పడేసి, నీళ్ళ గ్లాస్‌తో తిరిగి వచ్చి, గ్లాస్ రాజారావుకి ఇచ్చింది.

రాజారావు నీరుత్రాగి, పేపర్ అందుకున్నాడు.

కాంతం లోపలికెళ్ళి ప్లేటుతో వచ్చింది.

"ఏంటిది?" అడిగాడు.

"జీడిపప్పు పకోడి. జీతం తెచ్చావ్ కదాని" అంటూ టీపాయి మీద పెట్టింది. కొద్దిగా నోట్లో వేసుకొని నములుతూ వుండగా తన చిన్ననాటి సంఘటన గుర్తుకు వచ్చింది. అప్పట్లో అమ్మ ఒక కోడిని పెంచుతూ వుండేది. మిగతా సమయాల్లో దానికి ఒక్క గింజయినా వేసేది కాదు. కానీ, గ్రుడ్డు పెట్టిన రోజు మాత్రం గుప్పెడు గింజలు వేసేది! పాడు ముండ.. ఈ గుడ్డు పెట్టడానికి పాపం ఎంత కష్టపడిందో" అనేది.

తను ఈ రోజు గ్రుడ్డు పెట్టిన కోడి! నవ్వుకున్నాడు రాజారావు.

తను బయట పులే. అయినా ఇంట్లో కాంతం ముందు పిల్లే. పెట్టింది తిని, చెప్పింది విని, కావాలన్న పని చేసిపెట్టి, కాంతం కనుసన్నలలో కాపురం చేస్తున్నాడు తను. అంతకు మించి సింగిల్ పాయింట్ ఎక్స్ట్రా చేసినా నెత్తి మీద అప్పడాల కర్ర ఆడదుగానీ ఆమె నోట్లోంచి వచ్చే మాటలు శూలాల్లా పొడుస్తాయి.

వాళ్ళమ్మ చిన్నప్పుడు ఆవిడ నోట్లో వుగ్గు పోసిందో లేదో గానీ కంచు కరగబెట్టి పోసినట్లుంది. నోరు తెరిచిందే అనుకో. తమ యింటి మీదే కాదు చుట్టూ పది ఇళ్ళ మీద కాకులుండవు. అందుకనే తను వీలయినంత వరకు ఆవిడ నోటికి పని కల్పించే సాహసం చేయడు.

'కాంతంగారి మొగుడు'

'పాపం ఒట్టి అమాయకుడు'

'మరీ దద్దోజనం బాపతు'

తనని గురించి వాళ్ళూ, వీళ్ళూ అనుకొనే మాటలవి. నిజమే మరి. వారికంతే తెలుసు. ఆవిడ నోరు తప్ప తన నోరు ఎప్పుడైనా వాళ్ళు విని వుంటే కదా! నాలుగు తన్ని ఆవిడని కంట్రోల్ చేయలేక కాదు, ఆవిడ గోలకి వూరు, వాడా ఒకటవుతుందనే భయం. అందుకే ఆవిడ్ని అలా వదిలేశాడు తను.

"పాపం పోనీలే జీతం తెచ్చావుగా అని పకోడి పెడితే నోట్లో కూడా వేసుకొన్నట్లు లేదే" అంటూ టీ కప్పుతో వచ్చింది కాంతం. టీ కప్పు రాజారావుకి యిచ్చి, పకోడి ప్లేటు అందుకొంది.

ఆయనటీ తాగే లోపల, పకోడీని కరకర నమిలి మింగేసింది. "దేనికైనా ప్రాప్తముండాలి" అనుకొంటూ లేచి లోపలికెళ్ళింది.

రాజారావులేచి, "ఇదో కాంతం! అలా బయటికి వెళ్ళొస్తా" అన్నాడు.

"ఏంటో అయ్యగారికి బయట అంత అర్జెంటు పని. సర్లే వెళ్ళి త్వరగా వచ్చెయ్" అంది. రాజారావు బయటకు నడిచాడు.

❄ ❄ ❄

ఇంటి నుండి బయలుదేరిన రాజారావు నేరుగా బాబాయి ఇంటికి వచ్చాడు. వరండాలో కూర్చుని తాపీగా చుట్ట పీలుస్తూ, ఎక్కడో ఆలోచిస్తున్న బాబాయి, రాజారావుని చూడగానే, చుట్ట ఆపి ట్రేలో కుక్కి, "రావోయ్ రాజారావూ!" అన్నాడు.

చుట్ట పొగ అంటే రాజారావుకి చిరాకు. ఆ సంగతి బాబాయికి తెలుసు.

'ఆరోగ్యం ఎలా వుంది బాబాయ్?" ఎదురుగా కుర్చీలో కూర్చుంటూ అడిగాడు రాజారావు.

బాగుందన్నట్లు తలూపుతూ "ఓయ్ సుభద్రా రాజబాబు వచ్చాడు. కమ్మటి కాఫీ పట్రా" అన్నాడు.

రాజారావు జేబులోంచి ఓ కవర్ తీసి బాబాయికిచ్చాడు. బాబాయి దాన్ని అందుకొని జేబులో పెట్టుకున్నాడు. తర్వాత ఇద్దరూ కబుర్లలోకి దిగారు. ఈ లోగా పిన్ని కమ్మటి టిఫిన్‌తోపాటు కాఫీ కూడా ఇచ్చింది.

"బాబాయ్ ఈ నెలలో అరియర్ జీతం కొంత అదనంగా వచ్చింది. దానికి సంబంధించిన అదనపు సమాచారం కూడా కవర్లో వివరంగా రాశాను."

"నేను మళ్ళీ చూస్తానులే" అన్నాడు బాబాయి.

"బాబాయ్ మీరనేవారు లేకపోతే నేను, నేనేమయ్యేవాడినో. మీ రుణం తీర్చుకోలేనిది బాబాయ్" రాజారావుకి కళ్ళనీళ్ళు తిరిగాయి. లేచి కర్చీఫ్‌తో కళ్ళు తుడుచుకుంటూ బయటకు నడిచాడు. వెళుతున్న రాజారావు వైపు ఆర్ద్ర నయనాలతో చూస్తుండిపోయారా దంపతులు.

"ఈ రోజుల్లో తిన్నింటి వాసాలు లెక్కబెట్టే నీచుల్ని, పాలు తాగి గొమ్ము గుద్దే బిడ్డల్ని, అయినవారికి అందకుండా తప్పించుకునే అవకాశవాదుల్నీ చూశాంగానీ, ఇలా తనవారి కోసం ఆలోచించేది ఎవరు సుభద్రా" అన్నాడు కవరు భార్య చేతికిస్తూ బాబాయి.

"నిజమేనండీ ఇలాంటి శ్రీరాముడికి సీతలాంటి భార్య కాకుండా శూర్పణక లాంటి కాంతం దొరికింది"

"కాంతం చేతిలో పడి ఎలా వుండే రాజబాబు ఎలా అయిపోయాడే"

"అవునండీ బాబుని చూస్తుంటే నా గుండె తరుక్కుపోతోంది. కాంతంలో మార్పు ఎప్పుడు వస్తుందో.. బాబు ఎప్పుడు సుఖపడతాడో" నిట్టూర్చింది సుభద్ర.

❄ ❄ ❄


బాబాయి ఇంటి నుండి బయలుదేరిన రాజారావు నేరుగా ఇంటికి వెళ్ళలేదు. దగ్గర లోని పార్కులోకి నడిచాడు. ఒక సిమెంటు బెంచీపై కూర్చుని చుట్టూరా కలయజూశాడు. తను కలవాల్సిన వ్యక్తి ఇంకా రాలేదు. ఎదురు చూస్తూ ఆలోచనల్లోకి జారిపోయాడు.

తను పుట్టింది ఓ పల్లెటూర్లో. తన తండ్రి సాధారణ వ్యవసాయ కార్మికుడు. తనూ, చెల్లి రాజీ ఇద్దరే పిల్లలు. కష్టం తెలియకుండా తమని పెంచడానికి అమ్మా నాన్నలు ఎంతగానో కష్టపడేవారు.

అమ్మా నాన్న యిద్దరూ పొలం పనులకు వెళ్ళేవారు. తనని, చెల్లిని హైస్కూల్లో చేర్పించారు. బాగా చదవాలని ప్రోత్సహించేవారు. వారిలాగే తాము కష్టపడకూడదన్నది వారి కోరిక.

బాబాయిని కూడా నాన్నే చదివించాడట. పదో క్లాసు పూర్తి కాగానే బాబాయి ఎవరికీ చెప్పకుండా మిలిటరీలో చేరిపోయాడట. నాన్న అంటూ వుండేవారు.

అనుకోకుండా దురదృష్టం వెంటాడి, తను టెన్త్‌లో వుండగా, గుండెపోటు వచ్చి నాన్నగారు హఠాత్తుగా పోయారు. తమ జీవితాల్లో చీకట్లు ముసిరాయి. తోడు పోయిన పక్షిలా అమ్మ



## అగ్రహీరోల సరసన వస్తున్న అవకాశాలు!

హిందీలో దుమ్మురేపుతున్న తెలుగు పిల్ల సమీరా రెడ్డికి ఇప్పుడు తెలుగులోనూ మంచి అవకాశాలొస్తున్నాయి. ఇప్పటికే జూనియర్ ఎన్టీయార్ సరసన అమీషా పటేల్‌తో కలిసి నటిస్తుండగా, ఏప్రిల్లో షూటింగ్ ప్రారంభం కానున్న చిరంజీవి సినిమాలోనూ **భూమికతో** కలిసి నటించబోతోంది. అంతేగాక మరో ఇద్దరు పెద్ద హీరోలు కూడా తమ సినిమాల్లో సమీరారెడ్డిని రికమండ్ చేసినట్లు బోగట్టా! అమ్మడికి అవకాశాలిమ్మని కొందరు రాజకీయ నాయకులు రికమండ్ చేశానరన్నది లోగుట్టు!

ఎంతగానో విలవిల్లాడిపోయింది.

తనది తెలిసీ తెలియని వయసు. చెల్లి మరీ చిన్నది.

అమ్మ అప్పుడే పనిలోకి పోవటం బాగుండదని తనే పనుల్లోకి పోసాగాడు. ఇరుగు పొరుగు మేస్త్రీలు తనకి తక్కువ శ్రమ పనులు చెపుతూ, ఆదరంగా చూడటంతో కొంచెం తేలిగ్గానే బ్రతుకు సాగిపోసాగింది.

తను ఆ ఏడు టెన్త్ పరీక్షలు రాయలేదు. చెల్లి కూడా బడి మానేసి అమ్మకి తోడుగా యింట్లోనే వుండిపోయింది.

కాలం ఒకటిగా వుండదుగా! స్వర్గంలోని తనతండ్రి ఏ దేవుడికి విన్నవించుకున్నాడోగానీ, తన పాలిట దేవతామూర్తిగా మిలిటరీలోంచి తిరిగి వచ్చాడు బాబాయి. ఆయనకి రిటైర్‌మెంట్ ఇచ్చి పంపివేశారు. నేరుగా యింటికి వచ్చిన ఆయన అన్ని విషయాలు తెలుసుకొని ఎంతో బాధపడ్డాడు.

తమ బాధ్యతలను ఆయన భుజాన వేసుకున్నాడు.

మళ్ళీ తనని చదువుకి పంపించాడు. రాజీ మాత్రం తను చదవనని ఇంట్లోనే వుండిపోయింది. బాబాయికి వచ్చిన డబ్బులు బ్యాంకులో వేసి, తమకోసం ఖర్చుపెట్టేవాడు.

ఈ లోగా అమ్మ పోరును కాదనలేక, సుభద్ర పిన్నిని పెళ్ళిచేసుకున్నాడు. ఆవిడ కూడా మంచి మనసున్నదే కావటం వలన తమ కుటుంబానికి ఎలాంటి సమస్యలు రాలేదు.

రోజులు గడుస్తున్నాయి. సుభద్ర పిన్ని తమ్ముడితో రాజీ పెళ్ళి జరిగింది. అతడూ గవర్నమెంటు ఉద్యోగే కాబట్టి రాజీ బ్రతుకు సుఖపడిపోయింది. తను కూడా బాబాయి పుణ్యాన బాగా చదివి, ఉద్యోగం తెచ్చుకున్నాడు. తమ బాగోగులతో సరిపెట్టుకున్న బాబాయికి పిల్లలు లేరు. ఆ దంపతులు తీసుకున్న త్యాగ నిర్ణయమే దీనికి కారణం.

తనకు కాంతంతో పెళ్ళి జరిపించాడు బాబాయి. కాంతం వాళ్ళది కాస్త వున్న ఫ్యామిలీ కావటంతో చిన్నప్పట్నుంచీ కాస్త పొగరు వాతావరణంలో పుట్టి పెరిగినందున, తనని తనవాళ్ళని లెక్క చేయలేదు. వచ్చినప్పట్నుంచి వారిమీద పెత్తనం చెలాయించసాగింది. మందలించబోయిన తన మదికి ఒంటికాలితో లేచి కసిరిపారేసేది. "నీకు పెళ్ళాం కావాలా? వాళ్ళు కావాలి? తేల్చుకో" అని నిలేసేది.

సర్ది చెప్పబోయిన బాబాయితో "అసలు ఈ యింట్లో నీ బోడి పెత్తనమేంటి?" అని తిరగబడి మాట్లాడటంతో హర్టయిన బాబాయి, వేరుగా దూరంగా వెళ్ళిపోయాడు. ఆ తర్వాత అమ్మ కూడా కాంతం నోటిని భరించలేక రాజీ దగ్గరకు వెళ్ళి పోయింది. భార్యని అదుపులో పెట్టుకోలేక పోయిన తనను తానే నిందించుకునేవాడు. ఒక్కోసారి ఆత్మహత్య చేసుకోవాలన్నంత బాధ వేసేది. "కాలం జరిగేకొద్దీ పరిస్థితులు మారతాయి, పిరికితనంతో ఆత్మహత్యా



## అమ్మ

**అద్రిరాజము చెంతకరుదెంచి నిల్చినన్**
**చల్లదనమ్మున్నె తల్లివోలె?**
**పైడికొండను చేరి బతిమాల తీరునే**
**అమ్మ ఋణము జీవితమ్మునందు?**
**సేవకుల్ చేసెడి సేవలెట్టివి యైన**
**అమ్మ పెట్టిన రీతి కమ్మనగునె?**
**ఆపదన్ నిట్టూర్చి 'అమ్మా' యనగ లేక**
**నెట్టి బాధలనైన నెట్టగలమె?**

**వసుధమించిన సహనరూపమ్ము నీవె**
**తల్లి కలవాడె సుకృతి యిద్ధరణిలోన**
**వెలకులభియింప దేతల్లి విపణియందు**
**రావుబెట్టెడి సుతుడు దౌర్భాగ్యుడతడు**

**పంచదార కంటె పాయసాన్నము కంటె**
**తీయమావి కంటె తేనెకంటె**
**పనస తొనలకంటె ఫలరసములకంటె**
**'అమ్మ' యన్నపదమె అతిమధురము**

**-ద్విభాష్యం కామరాజు**
**(భావమంజరి నుండి)**

ప్రయత్నం చేయకు" అని బాబాయి మందలించాడు.

తన ముఖం ఈ జన్మలో చూపవద్దని తిట్టి వెళ్ళిపోయిన అమ్మని కన్విన్స్ చేసి, ఆమెకో అవగాహన కుదర్చటంతో బాబాయి పాత్ర కీలకం. రాజీని, రాజీ భర్తను పిలిచి, వారితో అన్ని విషయాలు చర్చించాడు. తనకీ, వారికీ మధ్య ఓ అవగాహన కల్పించాడు. దాని ప్రకారం అమ్మని దగ్గరుంచుకొని, ఆమె బాగోగులు చూసుకొనే బాధ్యత రాజీకి అప్పగించాడు. ఆమెకి అవసరమైన ఆర్థికపరమైన ఖర్చులన్నీ తను భరించాల్సిందిగా నిర్ణయించాడు.

ఆ నిర్ణయం మేరకే, తను ప్రతి నెలా జీతం రాగానే బాబాయిని కలిసి కొంత మనీ అందజేస్తాడు. అందులో కొంత తల్లికీ, కొంత తనింతవాడిని చేసిన బాబాయికీ ఉంటుంది. ఇలా తనవంతు ఋణం తీర్చుకుంటున్నాడు.

ఈ విషయం కాంతానికి తెలియకుండా, ఎంతో చాకచక్యంగా నడుపుకొస్తున్నాడు తను. ఆవిడకి తెలిస్తే తన బ్రతుకు గోదారే. తనకి వచ్చే వాస్తవమైన జీతం ఎంతో కాంతానికి తెలియదు. తను ఆవిడకి ఓ మొత్తం చెప్పాడు. దానినే నమ్మింది. ఆ లెక్కతోనే గడిపేస్తోంది.

జరిగే తంతు తెలీని కాంతం దృష్టితో తను అమ్మనీ, చెల్లినీ, బాబాయినీ వదిలేసి, ఆవిడ చేతికింద బ్రతుకుతున్న దద్దోజనం.

ఆవిడ ఆ తృప్తితోనే విర్రవీగేస్తూ వుంది.

"హలో బావా! ఎంతసేపయింది వచ్చి?" రాజీ భర్త పలుకరించటంతో రాజారావు ఆలోచనలకి బ్రేక్ పడింది.

"బావగారూ! మీ కోసమే చూస్తున్నాను" అని ఒక క్షణం ఆగి, "బావా! అమ్మని చూడాలని వుంది. ఒకసారి చూపించవా?" అన్నాడు రాజారావు.

"నీ మాట అంటేనే శివమెత్తిపోతోంది. అయినా నీ బాధ నాకు తెలుసుగా. అత్తయ్యని, రాజీని గుడిలోకి పంపి నేనిటు వచ్చాను. అదిగో ఆ బెంచి మీద నిల్చొని వీధి వంక చూస్తూండు. మరి కొద్దిసేపట్లో వారు గుడిలోంచి యీ దారిన వస్తారు. అత్తయ్యకి కనిపించకుండా చూడు" అన్నాడు రాజీభర్త.

"బావా! మీ ఋణం తీర్చుకోలేనిది. నేను చేయాల్సిన పని మీరు చేస్తున్నారు. సిగ్గుతో చచ్చిపోతున్నాను" కళ్ళలో నీళ్ళు సుళ్ళు తిరిగాయి రాజారావుకి.

"ఛా ఏంటిది బావా! మాకు మాత్రం బాధ్యత లేదా? ఒక్కోసారి పరిస్థితులు యిలా వస్తాయి. కూల్ యువర్ సెల్ఫ్" అంటూ రాజారావుని సముదాయించాడు రాజీ భర్త.

గోడ పక్క బెంచీ మీద నిల్చొని వీధి వంక చూస్తున్న రాజారావుకి, మరికొద్ది సేపటి తర్వాత, చెల్లితోపాటు నడిచి వస్తున్న తల్లి కనిపించింది.

గంభీరంగా ముందుకు సాగిపోతున్న తల్లికి, రెండు చేతులతో నమస్కరిస్తూ, "నీ ఋణం తీర్చుకోవాలనుందమ్మా! కానీ కాంతం చేతిలో బందీని. నన్ను క్షమించమ్మా. నేను అమ్మ కొడుకుని కాదమ్మా! ఆవిడగారి భర్తని" అనుకున్నాడు మనసులో. తల్లిని తనివితీరా చూసుకున్నాడు. హృదయం ద్రవించగా ఒక్కసారిగా బావురుమన్నాడు.

రాజీ భర్త వూరడించి వెళ్ళిపోయాడు. తల్లిని చూశానన్న తృప్తితో కొండంత భారాన్ని గుండెల్లోంచి దించుకున్న రాజారావు పార్కులోంచి ఇంటి వైపు నడిచాడు. ←